రాగం :　　　　　　　　　　తాళం :　　　　　　　　　　గానం :

రచన : డా॥ది. కామేశ్వర్　　　　　　　　　　　　　　　సంగీతం : కె.రామాచారి

# 119. అమ్మలాలి

ప ॥ అమ్మ లాలిపాటే అమృతమే

బ్రహ్మకూడ కోరె ఓ వరమే

అతి కమ్మనైన ప్రేమ చినుకు లాలి పాటగా

ప్రతి అమ్మ గుండెలయలు పలుకు బ్రతుకు పంటగా

చిరుగోరు ముద్ద వెన్న ముద్ద కలిపి తీయగా

మురిపాల పాలు రంగరించి అమ్మపాడగా ॥ అమ్మలాలి ॥

చ ॥1 చెదరిన కలలతో కలతలనిదురతో

ఎదురుగ కలవరపడు వేళలో

అలసిన కనులతో తెలిని దిగులుతో

అలజడి రగిలిన నడి రేయిలో

తన పాప రూపమే కను పాప దీపమై

ప్రతి అమ్మ హృదయమే ప్రవహించు గీతమై ॥ అమ్మలాలి ॥

చ ॥2 పలుకుల కందని మమతల మధువని

మురియుచు పరిమళములు చిందగా

జననికి సరియని దొరికిన వరమని?

ఒదిగెను స్వర లయలొక పాటగా

ఈ లాలీ అర్థమే నీతోడు నేనని

ప్రతి అమ్మ చూపుగా నడిపించు మనలని ॥ అమ్మలాలి ॥